క్లుప్తంగా

ఎస్.కోట బరిలో 12 మంది


కడుబండి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

శృంగవరపుకోట: సార్వత్రి ఎన్నికల సమరంలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారంతో ముగిసింది. శృంగవరపుకోట నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి 16 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా వీరిలో 14 మంది నామినేషన్లు సక్రమంగా ఉన్నట్టు నిర్ధారించారు. వీరిలో ఇద్దరు అభ్యర్థులు సోమవారం తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. తుదిపోరుకు ఎస్.కోట బరిలో 12 మంది అభ్యర్థులు ఉన్నట్టు ఆర్‌ఓ, మురళీకృష్ణ వెల్లడించారు. కడుబండి శ్రీనివాసరావు(వైఎస్సార్ సీపీ), కోళ్ల లలితకుమారి(టీడీపీ),గేదెల తిరుపతి (కాం గ్రెస్), బోను కృష్ణ(బీఎస్పీ) విన్న కోట జగన్నాథరావు(సమాజ్‌వాదీ పార్టీ), యాళ్ల వెంకటరావు (జాతీయ జన సేన), స్వతంత్ర్య అభ్యర్థులుగా గొల్ల ఈశ్వరరావు, చిప్పాడ శేషగిరిరావు, పిడిది ఈశ్వరమ్మ, భాస్కరభట్ల పుష్పలత, కె.లోకాభిరామ కోటి, వారాది చిరంజీవి ఉన్నారు. వీరికి గుర్తులు కేటాయించారు.

చీపురుపల్లి బరిలో ఏడుగురు..


బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి

చీపురుపల్లి: ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించి చీపురుపల్లి నియోజకవర్గ బరిలో ఏడుగురు అభ్యర్థులు నిలిచారు. బరిలో నిలిచిన తుది అభ్యర్థులు జాబితాను నియోజక వర్గ ఎన్నికల అధికారి, ఆర్డీఓ బి.శాంతి వెల్లడించారు. అందులో భాగంగానే బొత్స సత్యనారాయణ (వైఎస్సార్ సీపీ), కిమిడి కళావెంకటరావు (టీడీపీ), జమ్ము ఆదినారాయణ(కాంగ్రెస్), సబ్బి సత్యనారాయణ (బీఎస్పీ), అదపాక సూరిబాబు (రిఫారమ్స్ పార్టీ ఆఫ్ ఇండియా), కనిగిరి శ్రీనివాసరావు (జై భీమ్‌రావ్ భారత్ పార్టీ), గరుగుబిల్లి అప్పలనాయుడు (స్వతంత్ర) అభ్యర్థులు బరిలో నిలిచారు. అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించారు.

మే 1 నుంచి వేసవి శిక్షణ శిబిరం

చీపురుపల్లి: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మే ఒకటో తేదీ నుంచి వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు పీసీ స్వరూప్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరుగుతున్న మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరంలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, టెన్నీ కాయిట్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, తదితర క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 వరకు... సాయంత్రం 4 నుంచి ఆరు గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. శిబిరానికి పది నుంచి 16 సంవత్సరాలు లోపు వయస్సు గల విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు.

గ్రామాల్లో పోలీస్ కవాతు


మెరకముడిదాంలో కవాతు నిర్వహిస్తున్న ప్రత్యేక పోలీస్ బలగాలు

మెరకముడిదాం: మండలంలోని ఊటపల్లి, శ్యామాయవలస, మెరకముడిదాం గ్రామాల్లో బుదరాయవలస ఎస్సై బి. లోకేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలు సోమవారం కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్సై లోకేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

కళాశాల అడ్మిషన్లు ప్రారంభం


విద్యార్థుల నుంచి అడ్మిషన్లు తీసుకుంటున్న తెట్టంగి హైస్కూల్ హెచ్‌ఎం శ్యామలదేవి

గుర్ల: తెట్టంగి హైస్కూల్‌లో ఈ ఏడాది నుంచి జూనియర్ కళాశాల నిర్వహించనుండడంతో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌ఎం శ్యామలాదేవి తెలిపారు. పాఠశాల ఆవరణలో సోమవారం పలు గ్రామాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇకపై జూనియర్ ఇంటర్ స్థానికంగా చదువుకునే అవకాశం లభించిందన్నారు. ఎంపీసీ, సీఈసీ గ్రూపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు.

సహకరించండి

వేపాడ: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని వల్లంపూడి ఎస్‌ఐ.రాజేష్ కోరారు. మండలంలోని నీలకంఠరాజపురంలో ఎన్నికల కోడ్‌పై ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

వ్యవసాయానికి భరోసా

- ఐదేళ్లుగా అన్నదాతకు ఆర్థిక సాయం
- తాజా మేనిఫెస్టోలో రైతుభరోసా సాయం రూ.16 వేలకు పెంచుతూ నిర్ణయం
- రైతు భరోసా కేంద్రాలతో ఉన్న ఊరిలోనే విత్తనాలు, ఎరువులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



చీపురుపల్లి/ శృంగవరపుకోట: ప్రజాసంకల్పయాత్రలో రైతుల కష్టాలు తెలుసుకున్న జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అన్నదాతల కోసం వ్యవసాయంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. ఆరుగాలం శ్రమించే రైతులు సాగు సమయంలో విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు, ఇతర మదుపుల కోసం ఎలాంటి అప్పులు చేయకుండా ఉండాలనే రైతు భరోసా పథకానికి శ్రీకారం చుట్టి ఒక్కో రైతుకు ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్ల పాటు అందజేశారు. 2019కి ముందు రైతులు విత్తనాలు, ఎరువుల కోసం మండల కేంద్రాలకు తిరుగుతూ క్యూలైన్లలో గంటల సమయం నిలబడి, పోలీసుల లాఠీల దెబ్బలు తినాల్సిన దుస్థితి ఉండేది. రైతులు అలాంటి ఇబ్బందులు పడకూడదనే ప్రతీ గ్రామ సచివాలయ ఆవరణలోనే రైతుభరోసా కేంద్రాలను నిర్మించి ఉన్న ఊరిలోనే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లభించే విధంగా సీఎం జగన్ చర్యలు చేపట్టారు. దీంతో అన్నదాతలు రైతుభరోసా కేంద్రానికి వెళితే చాలు వారికి కావాల్సిన విత్తనాలు, ఎరువులు లభిస్తున్నాయి. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యం కొనుగోళ్లు చేపడుతుండడంతో రైతులకు దళారుల బెడద తప్పింది. ప్రతి సీజన్‌లోనూ సాగు చేసే పంటల వివరాలను ఈ- క్రాప్‌లో నమోదు చేయించి, పంటలకు నష్టం వాటిల్లితే సకాలంలో ప్రభుత్వం బీమా చెల్లించి ఆదుకుంది. 2019 నుంచి 2024 వరకు రైతుల కోసం అమలు చేస్తున్న రైతుభరోసా పథకాన్ని రాబోయే రోజుల్లో కొనసాగిస్తూ.. ఇప్పుడున్న సాయం రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతున్నట్లు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ప్రకటించారు. రైతుల కోసం ఈ ఐదేళ్లలో అమలు చేసిన ప్రతీ పథకం కొనసాగుతుందని సీఎం జగన్ చేసిన ప్రకటనపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చీపురుపల్లి నియోజకవర్గంలో రైతు భరోసా పథకం లబ్ధిదారులు, అందిన సహాయం

మండలం	రైతులు	ఖాతాల్లో జమ అయిన నగదు
చీపురుపల్లి	8,441	రూ.39,78,30,150
గుర్ల	11,386	రూ.30,19,71,500
మెరకముడిదాం	7,417	రూ.53,84,05,500
గరివిడి	9,633	రూ.35,46,50,000
మొత్తం రైతులు	36,877	రూ.127,36,72,150

ఎస్.కోట నియోజకవర్గంలో రైతు భరోసా లబ్ధిదారులు, అందిన సహాయం

మండలం	రైతులు	ఖాతాల్లో జమ అయిన నగదు
శృంగవరపుకోట	10,203	రూ.61.53 కోట్లు
జామి	10,270	రూ.85.18 కోట్లు
వేపాడ	8,895	రూ.42.71కోట్లు
లక్కవరపుకోట	10,350	రూ.65.27 కోట్లు
కొత్తవలస	6,679	రూ.39.52 కోట్లు
మొత్తం రైతులు	46,397	రూ.284.21కోట్లు

రైతులకు అండగా సీఎం..



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు ఎంతో అండగా నిలిచారు. గతంలో రైతులకు ఇన్ని సదుపాయాలు లేవు. జగన్ సీఎం అయ్యాక రైతుభరోసా పథకం ద్వారా ఏటా రూ.13,500 చొప్పున నా ఖాతాలో జమ చేశా రు. ఎక్కడకూ వెళ్లాల్సిన పని లేకుండా మా ఊరిలోనే రైతుభరోసా కేంద్రం ద్వారా విత్తనాలు, ఎరువులు సరఫరా చేశారు. పంటను కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. మళ్లీ జగన్ సీఎం అయితే రైతుభరోసా కింద రూ.16 వేలు ఇస్తానని చెప్పడం చాలా సంతోషంగా ఉంది. జగన్ చేసేది మాత్రమే చెప్తాడనే నమ్మకం మాకు ఉంది.

– ముల్లు సరస్వతి, మెట్టపల్లి, చీపురుపల్లి

సాయం ఎంతో ఉపయోగపడింది..



గతంలో సాగు సమయంలో అప్పులు చేసి మదుపులు పెట్టాల్సి వచ్చేది. కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పెట్టుబడి కోసం చేసే అప్పుల భారం తగ్గింది. రైతుభరోసా పథకం ద్వారా ఏటా రూ.13,500 తమ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఆ డబ్బులతో విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకున్నాం. గతంలో మాదిరిగా మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా ఊరిలోనే రైతుభరోసా కేంద్రాల వద్ద విత్తనాలు, ఎరువులు అంద జేశారు. సీఎం జగన్ హయాంలో రైతులకు చాలా మేలు జరిగింది. తాజాగా మేనిఫెస్టోలో రైతుభరోసా సాయం రూ.16 వేలుకు పెంచుతామని జగన్ హామీ ఇవ్వడం సంతోషంగా ఉంది.

– బూర్లి శ్రీను, పకీరుకిత్తలి, గుర్ల మండలం

సీఎం జగన్ రైతు పక్షపాతి



సీఎం జగన్ రైతుల పక్షపాతి అని మరొకమారు రుజువు చేసుకున్నారు.ఇదివరకు రైతులకు ఏడాదికి పెట్టుబడి సాయంగా వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద రూ.13,500 ఇది వరకు అందజేశారు. ఈ మొత్తాన్ని రూ.16వేలకు పెంచడం ఆనందంగా ఉంది. అలాగే రైతులకు సున్నా వడ్డీ పంట రుణాలు, ఉచిత పంటల బీమా కూడా కొనసాగుతాయని ప్రకటించారు. 2019లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారు. ఆయన మాట ఇస్తే చేస్తారు.

– రొంగలి రామ్మూర్తి, జాగరం గ్రామం, జామి మండలం

రైతులకు మరింత భరోసా



సీఎం జగన్ రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వ్యవసాయరంగం అభివృద్ధికి ఊతంగా నిలుస్తున్నాయి. సాగుపెట్టుబడిగా రైతు భరోసా పథకం పేరుతో అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతగానో ఉపయోగపడుతోంది. ఏడాదికి రూ.13,500 చొప్పున గత ఐదేళ్లలో రూ.67,000 అందజేశారు. మళ్లీ అధికారంలోకి వస్తే ఈ సహాయాన్ని ఏటా రూ.16 వేలు అందిస్తామని హామీ ఇవ్వడం ఆనందంగా ఉంది. రైతు భరోసా సాయం పెంచి అన్నదాతలకు మరింత భరోసా కల్పించారు.

– గొంప సోమునాయుడు, ఆతవ గ్రామం, వేపాడ మండలం

సంక్షేమ ప్రభుత్వానికి మద్దతివ్వండి..

- వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు


వంగపల్లిపేటలో ప్రచారం చేస్తున్న మజ్జి శ్రీనివాసరావుకు హారతులు పడుతున్న మహిళలు

చీపురుపల్లి: ఐదేళ్ల పాటు నిరంతరాయంగా సంక్షేమం అందించిన ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర డిప్యూటీ కో ఆర్డినేటర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని వంగపల్లిపేట, అంబేడ్కర్‌కాలనీ,రామాంజనేయకాలనీలో సోమవారం ఎన్నికలప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి, విజయ తిలకందిద్ది ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లిన ఆయన మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ,అభివృద్ధి పథకాలు కొనసాగుతాయన్నారు. నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, గిరిడ రాందాసు, మీసాల సీతారాం, అప్పలనాయుడు, యల్లంటి శివ, బోడసింగి సత్యం, రెడ్డి లక్ష్మునాయుడు, ఇప్పిలి గోవింద, గవిడి సురేష్, ఇప్పిలి తిరుమల తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగన్..


కృష్ణాపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు తదితరులు


వీరనారాయణంలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు భార్య మధును ముద్దాడుతున్న మహిళ


ఎస్.కోట పట్టణంలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హైమావతి

శృంగవరపుకోట: పేదల ఆర్థికాభివృద్దే ధ్యేయంగా పాలన సాగించిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. మండలంలోని కృష్ణాపురం, సంతగవిరమ్మపేట, వేములాపల్లి గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఐదేళ్లలో పార్టీలకతీతంగా అర్హులను వెతుక్కుంటూ వచ్చి పథకాలు అందించామని చెప్పారు. ఈఎన్నికలు పేదోళ్లు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధమని, పేదల పక్షపాతి జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. మరో పక్క ఎస్.కోట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే హైమావతి జోరుగా ప్రచారం చేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, నాయకులు, పార్టీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ రహ్మాన్, స్టేట్‌ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు పాల్గొన్నారు.

జగనన్నతోనే మహిళల అభ్యున్నతి

శృంగవరపుకోట: మహిళా సాధికారత, అభ్యున్నతి జగనన్నతోనే సాధ్యమని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు భార్య డాక్టర్ మధు అన్నారు. వీరనారాయణం గ్రామంలో సోమవారం రాత్రి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామ మహిళలు ఆమెకు హారతులు పట్టి, ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయాల్లో ఎన్నడూ ఎవ్వరూ చేయని విధంగా మహిళా సాధికారత కోసం పనిచేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. వైఎస్సార్ చేయూత, చేదోడు, ఆసరా, అమ్మ ఒడి వంటి పథకాలతో ఆర్థిక భరోసా కల్పించారని చెప్పారు. రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం మహిళలకు కేటాయించారని చెప్పారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టాన్ని తెచ్చారని, అక్కచెల్లెమ్మల అభ్యున్నతి కోసం వారి పిల్లల చదువుల భారం మేనమామలా తాను తీసుకున్నారన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన భర్త శ్రీనివాసరావును, విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు ఎం.సరోజిని, రంది అరుంధతి, కె.వెంకటరావు, ఎంపీటీసీలు కె.శ్రీదేవి, డి.కనకమహాలక్ష్మి, డాక్టర్ పి.వరలక్ష్మి, వైస్‌సర్పంచ్ పురుషోత్తంనాయుడు, మాజీ సర్పంచ్ ఎం.సోంబాబు, చింతల నారాయణమూర్తి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు


వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న జిల్లా కార్యదర్శి శ్రీనివాసనాయుడు


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో బొత్స గురునాయుడు

చీపురుపల్లి: సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పరిపాలన చూసి టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు జోరందుకున్నాయని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. సోమవారం ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెరకముడిదాం మండలంలోని గాదెలమర్రివలస గ్రామానికి చెందిన వలిరెడ్డి నారాయణరావు, వలిరెడ్డి రమణ, తదితర కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరందరికీ శ్రీనివాసనాయుడు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

మరడాంలో..

దత్తిరాజేరు: మండలంలోని మరడాం గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన 22 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరాయి. మరడాం సర్పంచ్ పోతల రామ లక్ష్మి భర్త శంకరరావు ఆధ్వర్యంలో పోరలి గ్రామంలో వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ ఇంటి వద్ద వారికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య కుమారుడు గురునాయుడు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పడం చంద్రబాబు నైజం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య


బొండపల్లి: కొత్త పనసలపాడులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య


గంట్యాడ: బుడతానపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ/బొండపల్లి: మాటతప్పడం, నమ్మించి వంచించడం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి నైజమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య ఆరోపించారు. గంట్యాడ మండలంలోని బుడతానపల్లి, నరవ, బొండపల్లి మండలంలోని వెదురువాడ, పాత పనసలుపాడు, కొత్తపనసలపాడు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ప్రచారసభల్లో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు 600 పైచిలుకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిలో ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తి సీఎం జగన్ అని అన్నారు. విద్య,వైద్య రంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, 2024 ఎన్నికల మేనిఫెస్టోలో కూడా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యమిచ్చారని చెప్పారు. మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, విజయనగరం ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పార్టీ గంట్యాడ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.వి.ప్రభాజీరాజు, బొండపల్లి ఎంపీపీ చల్లా చలం నాయుడు, పార్టీ మండలాధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, నియోజక వర్గ జేసీఎస్ కన్వీనర్ ఇ.కృష్ణ, మాజీ ఎంపీపీ బండారు బంగారం, సర్పంచ్‌లు కిలా పైడిరాజు, అలమండ వాణి, పతివాడ భాస్కరరావు, ఎంపీటీసీ మోపాడ సత్యవతి, అప్పలరాజు, వర్రి అర్జునమ్మ, నాయకులు ఎం.వెంకిరాజు, కిశోర్, రామ్మూర్తి, పాల్గొన్నారు.

కడుబండికి నాయీ బ్రాహ్మణుల మద్దతు


నాయీబ్రాహ్మణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- మమ్మల్ని గుర్తించింది జగనన్నే...
- స్పష్టం చేసిన నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు

శృంగవరపుకోట: మమ్మల్ని, మా కష్టాల్ని గుర్తించిన నాయకుడు, నాయీబ్రాహ్మణుల సంక్షేమం కోసం తొలిసారిగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం జగనన్నకు రుణపడి ఉంటామని ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో ఎస్.కోట నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘాల నాయకులతో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు సోమవారం సమావేశమయ్యారు. నాయీబ్రాహ్మణ నంద యువసేన జిల్లా అధ్యక్షుడు ఆతవ రమేష్, నాయీబ్రాహ్మణ సేవాసంఘం నియోజకవర్గ కన్వీనర్ కోడూరు శ్రీనివాసరావు, సంఘనాయకులు బైలపూడి సత్తిబాబు, ఆతవ మహేష్, జామి నారాయణరావు, లక్కవరపుకోట ఆనంద్, కొరువాడ శివ, మల్లువలస సన్యాసిరావు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణుల కోసం సీఎం జగన్ చట్టాలు చేశారని, ఉచితంగా సెలూన్లకు కరెంటు ఇచ్చి, ఒక్కో సెలూన్‌కు ఏడాదికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారని, పలు దేవాలయాల పాలకవర్గాల్లో స్థానం కల్పించేలా, సామాజిక భద్రత కల్పిస్తూ జీఓ.నెంబర్ 50 తీసుకొచ్చారన్నారు. జగన్ అందించిన సంక్షేమానికి కట్టుబడి ఆయనకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు భేషరతుగా మద్దతు తెలిసిన నాయీబ్రాహ్మణ వర్గానికి రుణపడి ఉంటామని, రాబోయే ఐదేళ్లలో సంఘానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. అనంతరం సంఘ నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు.

అభివృద్ధి చూసి ఓటెయ్యండి...

ప్రచార పర్వం

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమాన్ని చూసి ఓటెయ్యాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు బొత్స సత్యనారాయణ, కడుబండి శ్రీనివాసరావు,బొత్స అప్పలనరసయ్య, విజయనగరం, విశాఖ పట్నం ఎంపీ అభ్యర్థులు బెల్లాన చంద్రశేఖర్, బొత్స ఝాన్సీలక్ష్మి తరఫున వారి కుటుంబ సభ్యులు, నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటంటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. సంక్షేమం కొనసాగాలన్నా...అభివృద్ధి జరగాలన్నా.. వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్


గుర్ల: కెల్లలో ఉపాధి వేతనదారులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న బొత్స సందీప్


మెరకముడిదాం: పెదపూతికివలసలో ప్రచారం చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ సోదరి వెంకటలక్ష్మి , తదితరులు


దత్తిరాజేరు: పోరలిలో ఉపాధి పనుల వద్ద మాట్లాడుతున్న బొత్స గురునాయుడు


జామి: పావాడలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ గొర్లె సరయు, రవికుమార్, తదితరులు


లక్కవరపుకోట: కిత్తన్నపేటలో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ శ్యామల, మహిళా నేతలు


గజపతినగరం రూరల్: రంగుపురంలో ఉపాధి పనుల వద్ద మాట్లాడుతున్న జెడ్పీటీసీ గార తవుడు


గుర్ల: కోటగండ్రేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న పొట్నూరు సన్యాసినాయుడు, వరదా ఈశ్వరరావు


చీపురుపల్లి రూరల్: గరివిడిలో ప్రచారం చేస్తున్న నాయకులు వాకాడ శ్రీనివాసరావు, వాకాడ గోపి, తదితరులు


వేపాడ: బొద్దాంలో ఇంటింట ప్రచారం చేస్తున్న మండల నాయకులు


కొత్తవలస: చింతలదిమ్మలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, తదితరులు